విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 20 జులై 2025 | 8 పేజీలు

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఇస్రో సేవలు

శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల ప్రణాళికల రూపకల్పనలో ఇస్రో సేవలను వినియోగించుకునే యోచనలో టిటిడి కొన్నేళ్లుగా ముఖ్య వాహన సేవలో పాల్గొంటున్న భక్తుల సంఖ్య సుమారుగా లెక్కిస్తున్న టిటిడి సెప్టెంబర్ 24న ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయంలో టిటిడి కీలక నిర్ణయం తీసుకుంది.

- వార్త మెయిన్ పేజీలో

నేరస్తులను.. రాజకీయాల్లో ఊడ్చేయాలి

- ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ నిషేధం
- తిరుపతి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు

నేరస్తులను రాజకీయాల్లో ఊడ్చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఇంటిలో చెత్తను ఊడ్చి పారవేసినట్లే రాజకీయాల్లో సైతం నేర చరిత్ర కలిగిన వారిని రాజకీయాల్లో లేకుండా చేయాలని ప్రజలను కోరారు. శనివారం తిరుపతి జిల్లాలో ముఖ్యమంత్రి విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ప్రజా వేదిక వద్ద ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ వైసిపి పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేదా అని ప్రశ్నించారు.

- వార్త మెయిన్ పేజీలో

భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య

వార్త 2వ పేజీలో

టీటీడీలో నలుగురు అన్యమత ఉద్యోగులు సస్పెండ్

- వార్త మెయిన్‌లో

మతోన్మాదుల ఆగడాలను అరికట్టాలి

- రాజకీయ చైతన్యంతో కూడిన పోరాటం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర – తిరుపతి : కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు రాజకీయ చైతన్యంతో కూడిన పోరాటాలు సాగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇటు రాష్ట్రంలో అటు దేశవ్యాప్తంగా రోజురోజుకీ మతోన్మాదుల ఆగడాలు పెచ్చు మీరుతున్నాయని పేర్కొన్నారు. దీనిని అడ్డుకునేందుకు కార్యకర్తలు మొదట సైదాంతికంగా బలపడాలని సూచించారు. సిపిఐ తిరుపతి నగర 14వ మహాసభలలో భాగంగా రెండవ రోజు ప్రతినిధుల సభ తిరుపతి గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ లో రాధాకృష్ణ, ఎన్.డి.రవి, శివ, మంజుల అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన పుస్తక ప్రదర్శనలో పెరియార్ పుస్తకాన్ని ప్రదర్శించకూడదు, విక్రయించకూడదు అంటూ మతో న్మాదులు పుస్తకశాలలపై దాడులు చేయడం దారుణమన్నారు.

- వార్త తరువాయి 2లో

మతోన్మాదుల ఆగడాలను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి) హిందూ మతోన్మాదులు అభ్యుదయ సాహిత్యంపై దాడులకు తెగబడుతున్నారని దీనిని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, అభ్యుద యవాదులు, మేధావులు సమిష్టిగా తిప్పి కొట్టాలని కోరారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఆయన విధానాలకు అడుగులు మడుగులు ఒత్తుతున్న చంద్రబాబు పవన్ కళ్యాణ్ సైతం రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన హక్కులను అడగ కుండా మోడీ కోరగానే రాష్ట్రం మొత్తం యోగ నిర్వహిస్తామని 300 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు పరచడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శి ంచారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన సిపిఐ పేదలు బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించింది అన్నారు. తిరుపతి నగరంలో 24 కాలనీలు నిర్మించి వేలాదిమంది నిరుపేదలకు నీడను కల్పించిన ఘనత సిపిఐ దే అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ తిరుపతి నగరంలో నిన్నటి రోజు బారి ర్యాలీ, వేలాది మంది తో బహిరంగ సభ నిర్వహించుకున్నాం చాలా సంతోషం. అయితే తిరుపతి నగరంలో ఉన్న శాఖలు ను ప్రజా సమస్యలు కోసం చేసే పోరాటం, ప్రజా వ్యతిరేక విధానాలు పై జరిగే పోరాటాలలో స్వచ్ఛంద గా పనిచేసే విధంగా సైద్యంతి కంగా ఎదగాలన్నారు తిరుపతి నగరం లో పార్టీ విస్తరణ కోసం నూతనంగా వచ్చే కమిటీ ఆ దిశగా పనిచేయాలన్నారు . ఈ మహాసభల సందర్భంగా అర్హత పత్రాల కమిటీ గా బండి చలపతి, మినిట్స్ కమిటీగా ఆర్ బలరాం, మీడియా కమిటీగా ఎం డి ప్రసాద్ వ్యవహరించారు . ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, ఉదయ్ కుమార్, బి నదియా, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ గుర్రప్ప జిల్లా కార్యదర్శి జె నాగ రాజు, చారులత, హరిబాబు, డప్పుసూరి నాగభూషణం ఎర్రజెండా ప్రాముఖ్యతనువివరించేలాపాడినపాటలుసభీకులను ఆకట్టుకున్నాయి.

భర్త ఆత్మహత్య

విశాలాంధ్ర - తిరుపతి : భార్య భర్తల మధ్య కొంతకాలంగా విభేదాలు రావడంతో భార్యను హత్య చేసి భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం తిరుపతి నగర సమీపంలో మంగళం రిక్షా కాలనీలో సంచలనం సృష్టించింది. వివరాలు ఇలా ఉన్నాయి. మంగళం తిరుమల నగర్‌లో కాపురం ఉంటున్న లోకేశ్వర్ తన భార్య ఉష పై కొన్నేళ్లుగా అనుమానం పెంచుకుని నిరంతరం ఆమెను చిత్రహింసలు పెట్టేవాడు. ఈ క్రమంలో ఆమె పుట్టింటికి వెళ్లడం జరిగింది. ఆ తర్వాత ఉష ఓ ప్రైవేట్ ఫ్యాక్టరీలో పని చేసుకుంటూ జీవనం సాగించేది. విధులకు వెళుతూ ఉండగా మంగళం రిక్షా కాలనీ వద్ద నిఘా ఉంచిన భర్త లోకేశ్వర్ భార్య ఉషా ను కత్తితో దారుణంగా పొడిచి హత్య చేయడం జరిగింది. సమాచారం తెలుసుకున్న జిల్లా శాంతి భద్రతల విభాగం అదనపు ఎస్పి. రవి మనోహర్ ఆచారి, తిరుచానూరు సిఐ సునీల్ కుమార్, ఎస్ఐ. జగన్నాథ్ రెడ్డి, సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి హత్య జరిగిన తీరును పరిశీలించారు.. అనం తరం భర్త లోకేష్ తిరుమల నగర్‌లో అద్దెకు ఉంటున్న ఇంటిలోకి వెళ్లి చూడగా ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకోవడం జరిగిందని గమనించారు. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. భార్యాభర్తల మధ్య అనుమానంతోనే భార్య ఉషాను హత్య చేసి ఆ తర్వాత భర్త లోకేశ్వర్ ఆత్మహత్య చేసుకో వడం జరిగిందని ప్రాథమిక విచారణ లో తేలింది. ఇదిలా ఉండగా విడాకుల కేసు చివరి దశకు వచ్చింది భరణం కట్టించాల్సి ఉందని అందువల్ల హత్య చేసి ఉంటా డని అనుమానం వ్యక్తం చేస్తున్నారు పోలీసులు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

వాయులింగేశ్వరుని సేవలో మహారాష్ట్ర ఎంపీ

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వరస్వామిని శనివారం మహారాష్ట్ర ఎంపీ శ్రీకాంత్ షిండే దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఈయనకు శ్రీకాళహస్తి కలంకారీ కండువాతో సత్కరించి... స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రేపటి నుండి ఆగస్టు 19వ తేదీ వరకు శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :తిరుమల శ్రీవారి ఆలయం పక్కన గల పవిత్రమైన స్వామి పుష్కరిణి మరమ్మతు పనులు జూలై 20 నుండి ఆగస్టు 19వ తేదీ వరకు నిర్వహించనున్నారు.శ్రీవారి సాకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఏడాది పుష్కరిణి మరమ్మతులు నిర్వహిస్తారు.ఈ ఏడాది సెప్టెంబరు 24 నుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో నెల రోజుల ముందుగానే ఈ పనులు పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకొంటున్నారు.కావున ఈ నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. అదేవిధంగా ఈ నెల రోజుల పాటు భక్తులను పుష్కరిణిలోకి అనుమతించరు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించాల్సిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది .

యాళి వాహనంపై షణ్ముగుని వైభవం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: ఆడికృత్తిక ఉత్స వాల్లో భాగంగా శనివారం శ్రీవల్లీ, దేవసేన సమేత షణ్ముగస్వామి యాళి వాహనంపై పురవీధుల్లో ఊరేగారు. మొద ట స్వామి అమ్మ వార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో విశేషంగా అలంక రిం చారు. అనంతరం యాళి వాహనంపై అధిష్టించి మాడవీధుల్లో ఊరేగించారు. మంగళవాయి ద్యాలు, మేళ తాళాల మధ్య యాళి వాహనంపై ఊరేగుతున్న శ్రీవల్లీ, దేవసేన సమేత షణ్ముగస్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. అదేవిధంగా కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాగా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఉత్సవ మూర్తులు రావణ వాహనంపై భక్తులకు కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకుడు నాగభూషణం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండల ప్రధాన కార్యదర్శిగా కోటేశ్వరరావు

విశాలాంధ్ర-కోట: టిడిపి కోట మండల ప్రధాన కార్యదర్శిగా తిరు మలశెట్టి కోటేశ్వరావును శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.గతంలో కోట పట్టణ అధ్యక్షుడిగా 1999 -2004 రెండు పర్యాయాలు పనిచేశారు.అలాగే 2021లో సోషల్ మీడియా అధ్యక్షులుగా 2022లో గూడూరు నియోజకవర్గ అధికార ప్రతినిధిగా అంకితభావంతో పార్టీకి సేవలు అందజేశారు.ఈసందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా పార్టీకి అందజేసిన సేవలకు గుర్తింపుగా తనకు ఈపదవి అందచేయడం పట్ల గూడూరు నియోజకవర్గ శాసనస భ్యు లు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. అలాగే మండల కన్వీనర్ పలగాటి భాస్కర్ రెడ్డి,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, జిల్లారైతు విభాగ కార్యదర్శి నెల్లూరు మోహన్‌రెడ్డి,వెంకన్నపాలెంసర్పంచ్‌మధుయాదవ్‌లకుకృతజ్ఞతలుతెలిపారు.

తుమ్మలగుంటలో స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో గ్రామ శుభ్రత

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి రూరల్ మండలంలోని తుమ్మలగుంట పంచాయతీలో స్వచ్ఛతా హి సేవ 2025 కార్యక్రమం హర్షాతిరేకంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, కూటమి ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు నాయుడు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నేతృత్వంలో గ్రామాభివృద్ధికి సంకల్పంతో ముందుకు సాగుతోంది. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టితో మరుగుదొడ్ల నిర్మాణం, శుభ్రతపై అవగాహన కల్పించేందుకు గ్రామస్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించడం, వీధుల పరిశుభ్రత నిర్వహించడం ద్వారా స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని సాధించగలమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన స్వర్ణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయం. పరిశుభ్రత పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు, అని తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు గతంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం ద్వారా కూడా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచిన దృష్టాం తంగా నిలిచిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచా యతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ సుబ్బారామిరెడ్డి, ఎంపీటీసీ బుజ్జమ్మ, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పీ4 నిరుపేదలకు వరం

- మాజీ కౌన్సిలర్, టిడిపి యువనేత నాగమల్లి దుర్గ ప్రసాద్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పీ4 నిరుపేదలకు వరమని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి యువ నేత మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ కోరారు. పతకంపై మాజీ కౌన్సిలర్, టీడీపీ యువనాయకుడు నాగమల్లి దుర్గాప్రసాద్ ప్రజలకు అవగాహన కల్పించారు. పురపాలకసంఘ కార్యాలయలలో పీ4పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరికం దూరంచేయాలనే ఉద్దేశ్యంలో సీఎం చంద్రబాబునాయుడు ఈపథకాన్ని అమల్లోకి తెచ్చారన్నారు. పేదరికం దూరంచేయాలనే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబునాయుడు ఈ పథకానికి రూపకల్పన చేశారన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని వాడవాడల తిరుగుతూ అవగాహన కల్పిస్తున్నారన్నారు. అదేవిధంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయలలో అవినీతినిర్మూలనకు ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. దళారీ వ్యవస్థ,ను న్ధిర్మూలించి ఆలయ ఆదాయాన్ని పెంచారదన్నారు. ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వినయ్, పురపాలకసంఘుసిబ్బంది, మహిళాసమాఖ్యలు తదితరులు పాల్గొన్నారు.

ఛలో విజయవాడ పోస్టర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈనెల 21 వ తేదీన విజయవాడలో జరిగే ర్యాలీ నీ జయప్రదం చేయాలని ఏ. ఐ.టి. యు.సి అనుబంధ గ్రామ వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ గూడూరు డివిజన్ నాయకులు శనివారం గోగినేని పురం వద్ద ఛలో విజయవాడ పోస్టర్లు ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గూడూరు డివిజన్ నాయకులు మధిర బాలయ్య మాట్లాడుతూ జె.ఎల్.ఎం గ్రేడ్ 2 లకు పాత సర్వీసు రూల్స్ ప్రకారం ఏ.ఎల్.ఎం ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. నూతన వివక్ష పూరిత సర్వీస్ రూల్స్ రద్దు చేయాలన్నారు. ఏపీ ఎస్. ఈ.బి సర్వీస్ రూల్స్ ను అమలు చేయాలన్నారు. అక్టోబర్ 2019 నుండి సచివాలయ ఉద్యోగులకు అమలవుతున్న అన్ని రకాల సెలవులు, అలవెన్సులు జేఎల్ఎం 2 లకు అమలు చేయాలన్నారు. విద్యుత్ సంస్థలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈనెల 21 న విజయవాడలో జరిగే ర్యాలీ నీ జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జస్వంత్, శ్రీను, శివ , నరేష్ ,సందాని , తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా స్కూల్లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం కమ్మనపల్లి పంచాయతీలో ఉన్నటు వంటి కస్తూరిబా పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉపాధ్యాయులు విద్యార్థినిలకు ఉదయం 8 గంటల నుండి 11:30 వరకు ప్రతిజ్ఞను చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం జరిగినది.అనంతరం ప్లాస్టిక్ వాడటం వలన కలిగే అవాంతరాల గురించి విద్యార్థినిలకు బోధించడం జరిగినది. ప్లే కార్డ్స్ ను చేతిలో పట్టుకొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అంటూ నినాదాలు చేయడంతో కార్యక్రమం ముగిసినది. ఇదేవిధంగా ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమం చేయనున్నట్లు ఎస్ ఓ స్వరూప రాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు తర్జుంతాజ్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పిల్లలకు విద్యా సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పేదరిక నిర్మూలన సమాజంలో గౌరవంగా జీవించాలన్న జీవితం మెరుగుపడాలన్న విద్యతోనే సాధ్యమని మండల విద్యాశాఖ అధికారులు కె.రవీంద్రనాథ్, ఆవల ముని సుబ్రమణ్యంలు అన్నారు. మండలంలోని పుత్తేరి గ్రామంలో ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ మండల శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం గ్రామానికి చెందిన శ్రీకాళహస్తి పట్టణంలో శిరీష స్పానింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ శివ కేశవ్, శిరీష దంపతుల కుమారుడు యశ్వంత్ మౌర్య పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులందరికీ నోట్ బుక్స్, పెన్నులు, పలకలు, పెన్సిల్ విద్యాసామగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న శిరీష స్పానింగ్ సెంటర్ వారు శిరీష ఎస్టీయూ నాయకులు రామచంద్రయ్య, గజేంద్ర కుమార్, బాలాజి, బాల సుబ్రహ్మణ్యం, గ్రామ సర్పంచ్ రామమూర్తి పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-పుంగనూరు: స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన ర్యాలీని అధికారులు, సచివాలయ సిబ్బంది, మెప్మా ఉద్యోగులు ద్వారా మున్సిపల్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో పుంగనూరు పట్టణం జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని, ఇది ప్రజల సహకారంతోనే సాధ్యమైందని తెలిపారు. పరిశుభ్రతపై మరింత జాగ్రత్త తీసుకోవాలని, ప్రతి ఒక్కరు భాగస్వాములై పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు.

పేదవారి ఆకలి తీర్చే అన్నాక్యాంటీన్

- కన్నలి ప్రవీణ్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పేదవారి ఆకలిని తీర్చేందుకు కేవలం రూ.5కే నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించడం సంతోషకరమని తొట్టంబేడు మండలం పెద్దకన్నలికి చెందిన టీడీపీ యువనాయకుడు కన్నలి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పెద్దకన్నలికి చెందిన యువత వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తునానరు. ఈ నేపథ్యంలో వారు శనివారం పెద్దకన్నలికి చేరుకున్నారు. కన్నలి ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అన్నక్యాంటీన్‌కు చేరుకుని అక్కడ భోజనం రుచి చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం రూ .5కే అన్న క్యాంటీన్‌లో పేదవారి ఆకలి తీర్చడం ఎంతో సంతోషకరమన్నారు. గత వైసీపీ పాలనలో అన్నక్యాంటీన్లను మూత వేయడంతో చాలా మంది పేదవారు ఆకలిలో అల్లాడిపోయారన్నారు. అయితే టీడీపీ అధికారం లోకి రావడంతోనే అన్న క్యాంటీన్లను తిరిగి పునఃప్రారంభించడంతో మూడు పూటలా నిరాశ్రయులు, పేదల ఆకలి తీరుతోందన్నారు. ఇందుకు వారు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

భాను క్షమాపణలు చెప్పాలి.. లేకుంటే మహిళలచే ధర్నా

విశాలాంధ్ర-పుత్తూరు: మాజీ మంత్రి ఆర్కే రోజా పట్ల అసభ్యకరంగా మాట్లాడిన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ క్షమాపణలు చెపాలని, లేనిపక్షంలో మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని పుత్తూరు మున్సిపల్ చైర్మన్ హరి ప్రకటించారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడారు. హరి మాట్లాడుతూ పదేళ్లపాటు ప్రజాప్రతినిధిగా పనిచేసిన మహిళా మాజీ మంత్రి రోజమ్మను చెప్పలేని విధంగా దూషించిన మీరు సభ్యసమాజానికి ఎలాంటి సందేశాన్ని ఇవ్వాలనుకొంటున్నారని ప్రశ్నించారు. మహిళలను తూలనాడి సర్వ నాశనం అయిపోయిన వారి గత చరిత్రలను గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. వైఎస్సార్సీపీ పుత్తూరు పట్టణ అధ్యక్షుడు కె.సి.ఏకాంబరం మాట్లాడుతూ మహిళా మాజీ మంత్రి రోజాను అసభ్యకరంగా మాట్లాడి ఏమి సాధించాలనుకొన్నారని ప్రశ్నించారు. నగరి నియోజకవర్గంలో రోజమ్మ చేసినటు వంటి అభివృద్ధి. రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆమె చేసిన సేవా కార్యక్రమాలు ఇప్పటి వరకు ఎవరూ చేసిన దాఖలాలు లేవన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ఇ.చిరంజీవి మాట్లాడుతూ మహిళలను గౌరవించడం మన దేశ సంస్కృతి కాగా మన నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్ నీచ సంస్కృతికి తెరతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన

కార్యదర్శి సుబ్రమణ్యం. మాజీ మంత్రి రోజమ్మ పట్ల నగరి ఎమ్మెల్యే బాసు మాట్లాడిన తీరు సభ్యసమాజం తలదించుకొనేలా ఉందని అన్నారు. తక్షణం క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున మహిళలతో పుత్తూరులో ధర్నా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మీ. బెదిరింపులకు ఇక్కడ బెదిపోయే వారు ఎవరూ లేరన్నారు. రోజమ్మ వెంట వైఎస్సార్సీపీ కార్యకర్తల సైన్యం ఎల్లవేళలా వెన్నటి ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు శంకర్, అన్నాలోకవారం కుట్టి, బాలాజీ చక్రపాణి, మునిరత్నం ఈశ్వరయ్యయాదవ్ చిరంజీవియాదవ్ మురళీరెడ్డి. దేవేంద్రరెడ్డి గంగయ్య నాయుడు భాస్కర్ మస్తాన్, ఉషోర్, లక్ష్మణమూర్తి గుణ కేశవ పాల్గొన్నారు.

మామిడి రైతుకు రూ.260 కోట్లు విడుదల పట్ల హర్షం

- సత్వరం రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలి
- ఏపీ రైతు సంఘం, మామిడి సంక్షేమ సంఘం విజ్ఞప్తి

విశాలాంధ్ర-చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో మామిడి రైతులకు ప్రభుత్వ సబ్సిడీగా రూ.4చొప్పున 260 కోట్లు నేడు విడుదల చేయడం హర్షనీయమని ఏపీ రైతు సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. టీ.జనార్ధన్ కార్యదర్శి కె.మునిరత్నం నాయుడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తవనంపల్లిలో ప్రపంచ మామిడి దినోత్సవ సందర్భంగా 22వ తేదీన జరుగు మహాజన సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సబ్సిడీతో పాటు గుజ్జు ఫ్యాక్టరీ యజమానులు, రాంపుల నిర్వాహకులు చెల్లించాలి, రూ.8 ప్రభుత్వమే చొరవ తీసుకొని రైతుల అకౌంట్ లో రూ.520 కోట్లు జమచేసేందుకు పూనుకోవాలని వారు కోరారు. గతంలో గుజ్జు యజమానులు తెలిపిన విధంగా స్టాకు మిగిలిపోవడం, డిమాండు లేకపోవడం వంటి మాటలు బూటకమని నేడు రుజువుతోందని వారు పేర్కొన్నారు. అదే నిజమైతే నేడు రూ.8 నుండి రూ.10 చెల్లించేందుకు ఎలా ముందుకు వస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధి ప్రదర్శించి ప్రభుత్వ ఆదేశాలు ధిక్కరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు, చంద్రమౌళి రెడ్డి, మోహన్ రెడ్డి, శరత్, రామచంద్ర రెడ్డి బాబు రెడ్డి చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

ఎంపీడీవో వెంకటరత్నమ్మ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడవ శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పాఠశాలలో కూడా నిర్వహించాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ కోరారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కె.రమణయ్య ఆధ్వర్యంలో శనివారం రెండోవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ప్లాస్టిక్ నివారణకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధించాలన్నారు మరుగుదొడ్ల శుభ్రత బాధ్యత ఆయాలదేనన్నారు ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థుల చేత చేయించరాదన్నారు. తరగతి గదులు పాఠశాల ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు వలన అనేక అనర్థాలు కలుగుతాయని వివరించారు. బజారు వీధిలో విద్యార్థుల ప్లాస్టిక్ నిర్మూలన కొరకు ప్రజలకు అవగాహన కల్పించారు. పాఠశాల పరిసరాలు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలు,చెత్త, వ్యర్థాలు తొలగించడం ద్వారా పరిసరాలు శుభ్రత పర్యావరణ పరిరక్షణ చర్యలు నిర్వహించాలన్నారు. అనంతరం రెండవ ఎంఈఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది అన్నారు. ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుధ్య కార్మికులకు అప్పగిస్తే వారు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పరిశుభ్రత ఉన్న స్థలంలో అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు ఆరోగ్యకరత జీవన విధానం పర్యావరణ పరిరక్షణ భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిరంజీవి. సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గజరాజుల దాడులతో రైతులకు తీవ్ర నష్టం

- కందకాలు తవ్వి, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయండి
- సీఎం చంద్రబాబుకి దేవర మనోహర్ వినతి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం, అటవీ సమీప ప్రాంతాల గ్రామాలపై గజరాజుల బెడద పెరిగిపోతోందని తగిన భద్రతా చర్యలు తీసుకుని గజరాజుల నుండి ప్రజల ఆస్తి ప్రాణాలను కాపాడాలని జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ తీవ్ర మనోహర్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు వినతిపత్రం సమర్పించారు. ఎర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు, పాకాల, చంద్రగిరి మండలాల్లో అడవి ఏనుగులు తరచూ రావడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రైతుల పంటలు నాశనం కావడం, ఇంటి వద్దకే ఏనుగులు రావడం గ్రామస్తులను ఆందోళనకు గురి చేస్తోంది.ఈ నేపథ్యంలో బాధిత గ్రామస్తుల తరఫున శనివారం చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు. సమీప అడవుల నుంచి ఏనుగులు తరచూ గ్రామాల్లోకి వస్తున్నాయి. పంటలు ధ్వంసమవుతున్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రాణాలకు ప్రమాదం తలెత్తుతోంది. శాశ్వత పరిష్కారంగా సౌర కంచెలను ఏర్పాటు చేయాలని విన్నవించారు. గ్రామాల వద్ద సరిహద్దుల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, కందకాలు తవ్వడం ద్వారా గజరాజుల ప్రవేశాన్ని అడ్డుకోవచ్చని దేవర మనోహర్ అభిప్రాయపడ్డారు. ఏనుగుల కదలికలపై పహారా, హెచ్చరికల బోర్డులు, అలారంలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే కొంతమంది రైతులు వరుసగా రెండు సీజన్లు పంట నష్టాలను మూటగట్టుకోవాల్సి వచ్చిందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన సిఎం సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

మార్కెట్ చైర్మన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-పుంగనూరు: తెలుగుదేశం పార్టీ మండల బీసీ నేత సమీపతి యాదవ్ ను నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం పుంగనూరు మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించడంతో పట్టణంలోని మైనార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ ఇబ్రహీం షామీర్ ఇమ్రాన్ నజీర్ రాజు ఆధ్వర్యంలో ఆయనను శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ అందరికి సుపరిచితుడు ప్రజల మనిషి పార్టీ విధేయుడు సమీపతి యాదవ్ కు మార్కెట్ చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయనకు ఆ దేవదేవుని ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులు రానున్న రోజుల్లో రావాలని మనసారా కోరుకుంటున్నామన్నారు ఆయన కూడా పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచిస్తున్నామన్నారు.

పూతలపట్టులో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర'

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం పూతల పట్టు మండల కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం ఉదయం ఎంపీడీవో నాగరాజు ఆధ్వ ర్యంలో వివిధ శాఖ అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగరాజు మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమం బాధ్యత వాటి సంరక్షణ ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకూడదని క్రింది స్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజ్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం సింగన్న, అగ్రికల్చర్ ఏవో మధురవాణి, ఏపీవో సుధారాణి, అంగన్వాడి సూపర్వైజర్ భారతి, సిడిపిఓ నిర్మల, పంచాయతీ కార్యదర్శులు, పంచా యతీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

- పెనుమూరు ఎస్సై రామచంద్ర

విశాలాంధ్ర-పెనుమూరు: మండలంలోని పులికెల్ల పంచాయతీ చెర్లోపల్లి పాఠశాలను సందర్శించి అందులో ఉన్నటువంటి అంగన్వాడి పిల్లలకు బడి పిల్లలకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేసి పిల్లల క్రమశిక్షణతో చదువుకునే ఉన్నత స్థాయికి ఎదగాలని పెనుమూరు ఎస్ఐ రామచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం పాఠశాల నందు ఉన్నటు వంటి 40 మంది విద్యార్థులకు రాష్ట్రీయ గ్రామీణ సాక్షర కమిషన్. భారత ప్రభుత్వం న్యూఢిల్లీ వారి సంస్థ నుంచి మాజీ ఎంపీపీ షణ్ముఖ వర్మ కృషితో పులికెల్లి పంచాయతీలో ఉన్నటువంటి స్కూళ్లకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు బాలాజీ మాజీ ఎంపీటీసీ గోపాల్ నాయుడు, భాస్కర్‌నాయుడు, నరేంద్రారెడ్డి పులికల పంచా యతీ కార్యదర్శులు మనోరంజన మమత, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అందరి ఆశయం కావాలి

హెచ్.ఎం నాదముని రెడ్డి

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కేవలం విద్యావ్యవస్థ కాకుండా సమాజంలో అందరి ఆశయం కావాలనీ అప్పుడే అది సాధ్య మని డీ.ఎం.పురం హెచ్.ఎం నాదముని రెడ్డి పేర్కొన్నారు. శనివారం డీ.ఎం.పురం ఉన్నతపాఠశాల విద్యార్థులు పాఠశాల మరియు కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రం ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారాలను తొలగించారు. స్వచ్ఛమైన వాతావరణం ఆరోగ్యవంత మైన సమాజానికి మూలమని ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేసి వాళ్ళని భాగస్వాములను చేయాలని హెచ్.ఎం పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్లాస్టిక్ రహిత పాఠశాలకోసం ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణంద్ర అంటూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, కలైవాణి, సుమతి, డిల్లీ బాబు,బొజ్జా రాము, వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్, రాములు, రంజిత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు గాయాలు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును చూడటానికి భారీగా అభిమానులు, కార్యకర్తలు, నాయకులు విమానాశ్రయంకు చేరుకున్నారు. వడమాలపేట మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలుసుకునే క్రమంలో కాలువపై నడిచి వెళుతుండగా ఒక్కసారిగా బండ విరిగి కాలువలో పడడంతో ఆయన కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. అప్రమత్తమైన అధికారులు ఆయనను చికిత్స నిమిత్తం కరకంబాడిలోని అమర హాస్పిటల్ కి తరలించి వైద్యం అందించారు.

ప్రజా సంక్షేమమే సిపిఐ ఉద్యమ పోరాటం

- ఉద్యమానికి వందేళ్లు - జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పేదల సంక్షేమానికి, గ్రామీణ అభివృద్ధికి, ఉద్యమ పోరాటాలలో ప్రజల పక్షాన నిలబడిన సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకుందని తిరుపతి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నందు నాలుగవ మండల మహాసభ సిపిఐ మండల పార్టీ అధ్యక్షుడు కార్యదర్శి కత్తి ధర్మయ్య అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. మొట్టమొదటిగా ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య ఆలపించిన అభ్యుదయ గేయాలు సభను ఉత్తేజపరిచాయి. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి వందేళ్లు పూర్తి పూర్తయ్యాయన్నారు. ఈ పోరాటంలో భారతదేశంలో బ్రిటిష్ వారిని ఎదిరించడంలో కీలక పాత్ర సిపిఐ పార్టీ పోషించిందన్నారు. దేశ అభివృద్ధిలో సీపీఐ పోరాటాలదే కీలక పాత్ర దేశంలో భూ పోరాటాల ద్వారా లక్షలాది మంది పేదలకు భూమిని పంపిణీ చేసి, దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) దేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ పేదలు, రైతులు, కార్మికుల, సంక్షేమ కొరకు పోరాటం చేస్తూ అనేక ఉద్యమాల ద్వారా విజయాలు సాధించిందని కొనియాడారు. పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూముల కోసం పోరాడే పార్టీ సీపీఐ అని అన్నారు. తమ పార్టీ ప్రజల సంక్షేమం తప్పా.. ఇంకేమీ ఆశించడం లేదన్నారు. ఏమైనా ఆశించి ఉంటే ఇప్పటివరకు అర్హులైన నిరుపేదలకి ఇంటి పట్టాలు, భూ పంపిణీ చేయడమే పార్టీ ధ్యేయం అన్నారు. మండలంలో కణమనంబేడు రెవిన్యూ లెక్క దాఖలలో సర్వే నెంబర్ లు 252, 253, 254, ఉన్న భూమిని పేదలకు పెంచడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మండలంలోని అనేక గ్రామాలు ఇంటి పట్టాలు సమస్య రోజురోజుకి ఉత్పన్నమవుతున్నప్పటికీ. అధికారులు పరిష్కరించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని దుయ్యపట్టారు. బిజెపి పరిపాలన లోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశాలలో ఉన్న నల్లధనం కోటి 1.70 వేల కోట్ల రూపాయలు వెలికి తీసి ప్రతి పేదవారికి జన్ ధన్ ద్వారా వారి ఖాతాలకు సుమారు 15 లక్షల రూపాయలు వేస్తానని కల్లబొల్లి మాటలు వెల్లడించిన మోడీ ఆ నల్లధనం ఏమయ్యాయని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. బిజెపితో జతకట్టిన తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రజా సేవ చేయకుండా మోడీకి భజనపరులుగా మారిపోయారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రజలను మోసం చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పీ.హెచ్.డీ పట్టా పొందాడని విమర్శించారు. సూళ్లూరుపేట లో జరిగే జిల్లా మహాసభలను మండల ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రజానాట్యం మండల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ ఉద్యమానికి వంద సంవత్సరాల పూర్తయిన తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా మహాసభలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వందేళ్లుగా ప్రజా పోరాటం ఊపిరి పోసిందన్నారు. కళాకారులు కాళ్ల గజ్జి కట్టి, భుజానికి తప్పేట తగిలించి, వారి గాత్రాల ద్వారా ఉద్యమానికి నాటి తరానికి జోహార్లు అన్నారు. నాటి పోరాటాలలో యువకులు, విద్యార్థులు, కళాకారులు, రచయితలు, మేధావులను ఏకం చేసి పోరాటాలు చేసిన ఘనత సీపీఐ దేనన్నారు. పార్టీ అధికారంలోకి రాకపోయినా దేశాభివృద్ధిలో కీలక పాత్రపోషించిందని తెలిపారు. అనంతరం సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక సమస్యలు పేరుకుపోయినప్పటికీ అధికారులు నిరంకుశంగా వ్యవహరించడంతో ప్రజా సమస్యల పరిష్కారం కావడం లేదన్నారు. సమానత్వం మరియు నిజమైన ప్రజాస్వామ్యం సమాజం యొక్క కల కోసం సిపిఐ పోరాటాలు ద్వారా ఎందరో జీవితాలు అంకితం చేశారని వెల్లడించారు. మండలంలో ఉన్న సమస్యల పరిష్కరించుకోవడంలో సిపిఐ పార్టీ నాయకత్వంలో ఐక్యతముగా పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలం నుంచి వచ్చిన సిపిఐ కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న గ్రామ పోరాటం ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలం కిరణ్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: ప్లాస్టిక్ కవర్లను నిషేధించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించా లని మున్సిపల్ సిబ్బంది పొదుపు సంఘాల మహిళ లు ప్రజలకు అవగాహన కల్పించాలని టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీలం కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద పురపాలక సంఘ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సారిగా ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలను నాటడం జరిగిందని అవి ఈరోజు పెద్ద వృక్షాలు అయ్యాయని గుర్తు చేశారు. పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ కవర్లను ప్రతి ఒక్కరూ నిషేధించి స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో బిల్లు చెంచురామయ్య మస్తాన్ నాయుడు, రహీం, ఇజ్రాయిల్, మాకాని వెంకటేశ్వర్లు, ఇంచార్జ్ కమిషనర్ మురళి, వెంకటయ్య, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

నారప్ప కాలనీలో రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-పుంగనూరు: పుంగనూరు పట్టణం 11వ వార్డు నారప్ప కాలనీ రెండవ వీధిలో రోడ్డు లేక తీవ్ర అసౌకర్యాలు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోయారు శనివారం స్థానికులు తమ సమస్యను పరిష్కరించాలని కోరుత నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వర్షానికే రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన రాకపోవడం చాలా బాధాకరమన్నారు రోడ్డు సరిగా లేకపోవడం వల్ల తరచూ జరిగే ప్రమాదాల వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించాలంటూ డిమాండ్ చేశారు.

డిగ్రీ పట్టాలు ప్రదానోత్సవం

విశాలాంధ్ర-గంగవరం: మదర్ థెరిస్సా ఏంసీఏ కళాశాలలో శనివారం డిగ్రీ ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ రవీంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సంస్కారం, క్రమశిక్షణతో ముందుకు సాగి ఉన్నత స్థాయిలో కొనసాగాలని కోరారు. కళాశాలలో 125 మంది విద్యార్థులు ఎంసీఏ 105 మందికి డిగ్రీ ప్రదానం చేశారు. కళాశాల సలహాదారు రాజేంద్రారెడ్డి మాట్లాడుతూ కళాశాలలో ఏంసీఏ పూర్తి చేసిన విద్యార్థులు 105 మందికి ఉద్యోగాలు పొందారని అన్నారు. చదువు పూర్తి చేసిన విద్యార్థులు కళాశాలకు తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చి దేశాభివృధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు 15 మంది టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పయ్యావుల మురళి నాయుడు సహాయ సహకారాలతో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులు కిట్లను సద్వినియోగ పరుచుకోవాలని ఆరు నెలలపాటు మెడిసిన్స్ మరియు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారికి మంచి ఫలితాలు కనిపిస్తాయని అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని తొందర్లో దాతల సహకారంతో లైఫ్ టైం ప్రాజెక్ట్‌గా నిర్వహించేందుకు ప్రగతి సేవా సంస్థ కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డాక్టర్ లక్ష్మీనారాయణ, టీవీ సూపర్వైజర్ సురేందర్ రెడ్డి, టీబీ అర్బన్ టిబిహెచ్ వి.ప్రియాంక, ల్యాబ్ టెక్నీషియన్ జస్వికా సింగ్, ప్రగతి సేవా సంస్థ ట్రెజరరీ కాటూరి శ్రీనివాసులు, ప్రగతి కుటుంబ సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, కుమార్ నాయుడు రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్, డీవీఎంసీ సభ్యులు కోట వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరరావు నాగరాజు విజయ్ కుమార్, నాగేంద్ర, హాస్పిటల్స్ సిబ్బంది మౌల, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆడికృత్తికకు సర్వం సిద్ధం

- విజ్ఞానగిరిపై విస్తృత ఏర్పాట్లు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ఆదివారం నిర్వహించ నున్న ఆడికృత్తిక ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. షణ్ముగుడు కొలువై ఉన్న విజానగిరిపై విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆడికృత్తికను పురస్కరించుకుని శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ క్రమబద్దీ కరించారు. ఆడికృత్తిక ఉత్సవాలకు వేలాదిగా భక్తులు తరలిరానున్నారు. పూల కావళ్ళతో వచ్చే భక్తులు తలనీలాలు సమర్పించి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. అందుకోసం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. బాబు అగ్రహారం లోని నారద పుష్కరిణిలో భక్తులు తలనీలాలు ఇవ్వడానికి, స్నానం చేయడానికి, మహిళలు బట్టలు మార్చుకోవడానికి ఏర్పాటు చేశారు. తలనీలాలు సమర్పించిన భక్తులు కొండపై ఉన్న స్వామి వారిని దర్శించుకోవడానికి క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. కొండపైకి ఎక్కడానికి, దర్శనం తర్వాత తిరిగి కిందకు రావడానికి ప్రత్యేక మెట్ల మార్గాలున్నాయి. కొండపై ఉన్న ఆలయ పరిసరాలను అభివృద్ధి పరిచారు. గతంలో కన్నా ఎక్కువ మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం ఉండే ఏర్పాట్లు జరిగాయి. కాగా భరణి సందర్భంగా శనివారం కూడా కొందరు భక్తులు పూల కావళ్ళతో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు వాహనాల మళ్లింపు చేపట్టారు. ఆర్టీసీ బస్టాండు, కుమారస్వామి తిప్ప, కొత్తపేట, పెద్ద మసీదు వీధుల్లో భారీ వాహనాలు తిరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తీరాలయంలోని శ్రీవల్లీ, దేవసేన సమేత చెంగల్రాయస్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. ఈ వేడుకల్లో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వీక్ష ది స్కూల్ విద్యార్థులతో ఎనర్జీ సైంటిస్ట్ జర్మనీ సాయిరాం

విశాలాంధ్ర - తిరుపతి : ఎనర్జీ సైంటిస్ట్ జర్మనీ సాయిరాం వీక్ష ది స్కూల్ విద్యార్థులతో ఎనర్జీ,ఫాస్ట్ వేదిక్ శాటిలైట్,ఫాస్ట్ వేదిక్ రోబోటిక్ పై ముచ్చటించారు. స్థానిక బైరాగపట్టెడ ఆర్చ్ నందు గల వీక్ష ది స్కూల్ లో శనివారం ఉదయం విద్యార్థులుకు ఎనర్జీ,ఫాస్ట్ వేదిక్ శాటిలైట్,ఫాస్ట్ వేదిక్ రోబోటిక్ అనే అంశాలపై ఎనర్జీ సైంటిస్ట్ జర్మనీ సాయిరాం అవగాహన కల్పిస్తూ, విద్యార్థులలో ఎనర్జీని పరిశీలించారు. ప్రపంచంలోనే 48 దేశాలు తిరిగి ఎనర్జీ అంశాలపై ఆ దేశాలలో స్థల మహత్యం వంటి అంశాలను చక్కగా వివరిస్తూ మన దేశం చాలా గొప్ప దేశమని, అందులోని వనరులను ఉపయోగించుకొని ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రియ యోగ ట్రైనర్ శివాజీ మాట్లాడుతూ మనదేశంలోని భద్రాచలం గడ్డ పైన పుట్టిన బాల రాముడి లాగా సాయిరాం జర్మనీ దేశంలో 5,6 సబ్జెక్టులపై పిహెచ్‌డి (ఇన్ ఎనర్జీ, ఫాస్ట్ వేదిక్ శాటిలైట్ ఫాస్ట్ వేదిక్ రోబోటిక్స్) డాక్టరేట్లు అందుకొని ఇప్పుడు మన సంస్థకు రావడం చాలా సంతోషమని తెలిపారు. సంస్థ డైరెక్టర్ ఆర్కే విముల మాట్లాడుతూ విద్యార్థులు ఈరోజు పిల్లలే రేపు భావి భారత పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షి ంచారు. ఆర్కే ఇన్స్టిట్యూషన్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోజులలో టెక్నాలజీతో పోటీపడే విధంగా విద్యావ్యవస్థ ఉండాలని, టెక్నాలజీలో ముందంజలో ఉండేందుకు ఎనర్జీ అనే అంశంపై పిల్లలకు ఉపయోగ పడుతుందని, రోబోటేక్స్, ఫాస్ట్ వేదిక శాటిలైట్, వంటి అంశాలను చక్కగా వివరించారని తెలియజేశారు. అనంతరం జర్మనీ దేశంలో ఉన్నత విద్య అభ్యసించిన సైంటిస్ట్ సాయిరాంని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యస్వీయూలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నెలలో ప్రతి మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర " కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ పరిపాలనాది కారులైన ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని సైన్స్, ఆర్ట్స్, కామర్స్ - మేనేజ్మెంట్, ఇంజనీరింగ్ కళాశాలలు తమ తమ కళాశాలల పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలలో పరిసరాలను శుభ్రంగా వుంచే పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో డీన్లుఆచార్య చంద్రాయుడు, ఆచార్య సురేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె,మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాల పునాది వైఎస్సార్‌సీపీ - అరెస్టులతో భయపడేది కాదు

మిథున్‌రెడ్డి అరెస్ట్‌కు కూటమి కుట్ర : ఎంపీ

విశాలాంధ్ర - తిరుపతి : గత సార్వత్రిక ఎన్నికల తర్వాత తర్వాత నెలకొన్న పరిస్థితుల నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయక త్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తక్కువ కాలంలోనే రాజకీ యంగా కోలుకొని బలమైన ప్రజాగొంతుకగా నిలిచిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అన్నారు. ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ ప్రభుత్వం ముచ్చెమటలు పట్టించే స్థాయికి చేరిందని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లో టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్‌తో పాటు టీడీపీ నాయకులకు దిక్కుతోచని స్థితి ఏర్పడిందని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేక, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చే కుట్రలో భాగంగా లోక్‌సభ పక్ష నేత మిథున్‌రెడ్డిలాంటి బలమైన నాయకులను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అక్రమ అరెస్ట్‌లతో మా పార్టీని రాజకీయంగా ఎంత మాత్రం దెబ్బతీ యలేరని తెలుసుకోవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీ యం పోరాటాల పునాదులపై నిర్మితమైందని అరెస్ట్‌లు, నిర్బంధాలు వైఎస్సార్‌సీపీకి కొత్తేమి కాదన్నారు. మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు, సాక్ష్యాలు లేకపోయినా మా పార్టీ లోక్‌సభ పక్ష నేతను అరెస్ట్ చేయాలనుకోవడం ద్వారా, చంద్రబాబు ప్రభు త్వం తనది కక్షపూరిత పాలన అని నిరూపించుకుంటున్నారు. మిథున్‌రెడ్డిపై రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసును, న్యాయ పోరాటం ద్వారా ఎదుర్కొంటారని తెలిపారు. ఇలాంటి కుట్ర పూర్తిగా కేసులకు భయపడే తత్వం తమ నాయకులది కాదని అన్నారు.

రాధమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పూతలపట్టు : పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, బొమ్మాయపల్లె గ్రామానికి చెందిన శ్రీ వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్త సతీమణి రాధమ్మ భౌతికకాయాన్ని పూతలపట్టు శాసనస భ్యులు డాక్టర్.. మురళీమోహన్ గారు సందర్శించి నివాళ్ళు అర్పించారు. అనంతరం మృతిరాలి కుటుంబ సభ్యు లను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్ర మంలో గంగాధర నెల్లూరు నియోజ కవర్గం పరిశీల కులు ఎన్.పి.జయప్రకాష్ శాఖ నాయుడు, బంగారు పాళ్యం మండలం అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

వైద్య విద్యలో నైతిక విలువలు అత్యవసరం

ఎథిక్స్ వర్క్‌షాప్‌లో వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్

విశాలాంధ్ర -చిత్తూరు: వైద్యవృత్తిలో నైతిక విలువలు అత్యంత అవసరమని అపోలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ అన్నారు. మెడికల్ పీజీ విద్యార్థులు, అధ్యాపకుల కోసం శనివారం చిత్తూరులో అపోలో వైద్య విజ్ఞాన పరిశోధన సంస్థ నిర్వహించిన "ఎథిక్స్ వర్క్‌షాప్" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్ అపోలో హాస్పిటల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ ఫౌండేషన్ ఇండియన్ సొసైటీ ఫర్ క్లినికల్ రీసర్చ్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా డా. వినోద్ భట్ మాట్లాడుతూ "ఎథిక్స్, మోరల్, లీగల్ అంశాలు ఒకదానికొకటి అనుసంధానమై ఉంటాయి. వైద్యవృత్తిలో నైతికతకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే నిజమైన వైద్యుని బాధ్యత" అని పేర్కొన్నారు. ప్రముఖ రీసోర్స్ పర్సన్లుగా మంగళూరు కస్తూరిబ మెడికల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ డా. అనిమేష్ జైన్, ప్రొఫెసర్ అశోక్ షేనాయ్ హోజరై, వైద్య రంగంలో నైతికత ప్రాధాన్యతపై విలువైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో అపోలో వైద్య విజ్ఞాన పరిశోధన సంస్థ డీన్ డా. ఆల్ఫెర్డ్ జే. అగస్తిన్, జీఎం వినోద్‌కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ ఉషా అడిగ, ఫార్మకాలజీ విభాగం హెచ్‌ఓడి డాక్టర్ సచ్చిదానంద అడిగ, పీజీ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దోమ కాటుకు గురి కావొద్దు: డాక్టర్ శ్రీ లక్ష్మి

విశాలాంధ్ర - రేణిగుంట : దోమ కాటు కు గురికా వద్దని తారకరామ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రెడ్డి వారి శ్రీలక్ష్మి తెలియజేశారు. శనివారం కుమ్మరపల్లి గ్రామం నందు డెంగ్యూ మాసో త్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ జాతీయ డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డెంగ్యూ వ్యాధికి కారణమైన దోమ పుట్టుక, పెరుగుదల దోమలు పుట్టకుండా కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి శుక్రవారం" డ్రై డే "పాటించాలని కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు అనుగుణంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటి పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవ డంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో వినియోగం లేని పాత సామగ్రిని తొలగించాలన్నారు దోమతెరలు వాడాలని సూచించారు. కాశి వడపోసిన నీళ్లు తాగాలన్నారు. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై వచ్చి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు. అనంతరంహెల్త్ సూపర్వైజర్ పుష్ప లత మాట్లాడుతూ అంటూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమల నివారణకు రాత్రిపూట వేపాకు పొగవేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో,ఎం. ఎల్ .హెచ్ .పి. కావేరి, ఏ.ఎన్.ఎం. పావని, ఆరోగ్య కార్యకర్త,ఆశా కార్యకర్త క్రాంతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన శంకర్ రెడ్డి



విశాలాంధ్ర-సత్యవేడు: తిరుపతిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతికి వచ్చిన నేపథ్యంలో సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి స్వాగతం పలికారు శనివారం రేణిగుంట ఎయిర్పోర్ట్లో చంద్రబాబు నాయుడుకు శంకర్ రెడ్డి ఘన స్వాగతం పలికి పూల బొకే అందించారు. ఈసందర్భంగా పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్గా నియమితులైన శంకర్ రెడ్డి స్వల్ప కాలంలోనే నియోజకవర్గంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రస్తుతం జిల్లాలోని మూడవ స్థానంలో నిలపడం పట్ల ముఖ్యమంత్రి శంకర్ రెడ్డిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని ఆయన సూచించినట్లు సమాచారం.

ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర భాగంలో శనివారం ఉదయం ఎంపీడీవో టి.చంద్రమౌళి ఆధ్వర్యంలో వివిధ శాఖ అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మొక్కలు నాటే బాధ్యత వాటి సంరక్షణ ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉంటారని పేర్కొన్నారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకూడదని కింది స్థాయి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, ఏవో విద్యావతి, ఏపీవో కిరణ్ కుమార్ ఈవో నాగరత్నమ్మ, ఎంసిఓ ఏకాంబరం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పరిశుభ్రత వాటిపై ప్రతిజ్ఞ చేయించారు.

స్వచ్ఛభారత్లో అందరూ పాల్గొనాలి

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలో ని చారాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో "ప్లాస్టిక్ వల్ల వచ్చే కాలుష్యాన్ని నిర్మూలిద్దాం " అనే థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా మూడవ శనివారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా అందమైన, ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు 'ప్లాస్టిక్ భూతాన్ని అంతమొందించి, ప్రకృతికి శాప విముక్తి ప్రసాదించాలని' సింగల్ యూజుడ్ ప్లాస్టిక్ అంటే ఏంటి? దాని వల్ల వచ్చే భయంకరమైన నష్టాలు? నివారణ మరియు ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రయోగాత్మకంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు రేణుక అవగాహన కల్పించారు. తదుపరి పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులునారాయణ, రూబిరాణి వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేంద్రబాబు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-పుత్తూరు: విద్యాసంస్థల పరిసరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల మూడవ శనివారం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంస్థల్లో విద్యాలయాల్లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. జూలై మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర నినాదం ప్లాస్టిక్ ను అంతం చేసే దినం గా ప్రభుత్వం నిర్ణయించింది. కాబట్టి పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు కళాశాలలో పచ్చదనాన్ని పెంచడం కోసం మొక్కలను నాటారు. విద్యార్థిని విద్యార్థుల చేత ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు వాటి పునర్వినియోగంపై ప్రదర్శన, ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన సదస్సు, ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ విద్యార్థుల ర్యాలీ.. తదితర కార్యక్రమాలతో గత నాలుగు రోజులుగా కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అత్యవసరమైతే తప్ప ప్లాస్టిక్ ను వాడరాదని, వీలైనంతవరకు గుడ్డ బ్యాగులను వాడాలని సూచించారు. ప్లాస్టిక్ భూమిలో క్షయం కావడానికి వందల సంవత్సరాల కాలం పడుతుందని, ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక ప్రమాదకర వ్యాధులు వస్తాయని ప్రిన్సిపాల్ అన్నారు. వర్షాకాలంలో మొక్కలు నాటితే బాగా బ్రతుకుతాయని తద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని ఇతర వక్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కె.శ్రీనివాసులు, బాబురావు ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుజనా, డాక్టర్ ఏ.దేవకి, ఏ.నాగేశ్వరరావు,డాక్టర్ ఎం.షర్మిల, డాక్టర్ వి.వాసవి, టి.నరసింహులు, డాక్టర్ పి.వరలక్ష్మి, డాక్టర్ సి.వెంకట కృష్ణయ్య, డాక్టర్ జి తిరుమలయ్య, డాక్టర్ జి.గంగయ్య, ఫిజికల్ డైరెక్టర్ సూర్యబాబు తదితర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారు సొత్తులు లభ్యం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని రాజనాలబండపై శనివారం సత్యప్రమాణాల జోరు కొనసాగింది. ఈ ప్రాంతం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజనాలపై వెలసిన ప్రసన్న ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. కొందరు సొమ్ము పోగొట్టుకున్న వారు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు. అనుమానితులు అధిక సంఖ్యలో తరలివచ్చి సత్య ప్రమాణానికి పూనుకున్నారు. శనివారం జరిగిన సత్య ప్రమాణాలలో మదనపల్లి మండలం, వలసపల్లి దిగువ కృష్ణాపురం కు చెందిన గంగాదేవి కి చెందిన టీకాబిళ్ళ, అలాగే బోనమందకు చెందిన రామయ్య కుమారుడు ప్రసాద్ కు చెందిన బంగారు కమ్మలు, మాటీలు సత్యప్రమాణం ద్వారా వచ్చాయని, మొత్తం ఇరవై రెండు గ్రాములు ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తి తెలియజేశారు. స్వామివారికి ఉదయాన్నే అభిషేకము అలంకరణ గావించారు. సత్య ప్రమాణాలకు వచ్చిన భక్తులు స్వామి వారి మహిమలు తెలుసుకొని ప్రమాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సుఖ ప్రసవం జరిగేలా చూడాలి

విశాలాంధ్ర-పూతలపట్టు: ప్రభుత్వ ఆసుపత్రిలో స్త్రీలకు సుఖ ప్రసాదం జరిగేలా చూడాలని గర్భిణీలకు అవగాహన కల్పించారు. పూతల పట్టు మండలం బందార్లపల్లె తో జరుగుతున్న ఔట్రిచ్ కార్యక్రమాన్ని శనివారం హనుమంతరావు తనిఖీ చేశారు. హై రిస్క్ గర్భిణీలను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. నూరు శాతం టీకాలు పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఆయన పాటుహెచ్ ఓ లక్ష్మీనారాయణ వైద్య సిబ్బంది కార్యక్రమాలపై పూర్తిస్థాయి వారికి అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ పద్ధతిలో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రం లోని జడ్పీ హైస్కూల్ నందు శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్లైన్ పద్ధతిలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్ని సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులకు క్లస్టర్ కాంప్లెక్స్ మీటింగ్ సమావేశం జరిగినది. ఇందులో పాఠశాల ఎన్రోల్మెంట్, విద్యార్థుల ఫార్మేటివ్ అసెస్మెంట్ కు సంబంధించినటువంటి విషయాలను మరియు అధునాతన సబ్జెక్టు పరిజ్ఞానాన్ని గురించి తెలుసుకోవడం జరిగిందని ఆయా సబ్జెక్టులలో పరిజ్ఞానం కలిగినటువంటి ఉపాధ్యాయులు ఎమ్మార్పీగా విధులు నిర్వహించడం జరిగిందని, బాలికల ప్రధాన ఉపాధ్యాయురాలు దేశమ్మ మరియు బాలుర ప్రధాన ఉపాధ్యాయురాలు మాంచాల తెలియజేశారు.

సత్యవేడులో 'సుపరిపాలనలో తొలి అడుగు'

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని నేతాజీ రోడ్డు మార్గంలో పలువురు టిడిపి నేతలు శనివారం సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి మాజీ ఎంపిటీసీ రాధయ్య, టౌన్ ప్రెసిడెంట్ షణ్ముగం, హాస్పటల్ కమిటీ మెంబర్స్ హేమభూషణ్ రెడ్డి, ధన, సీనియర్ నాయకులు ఎంఎం రవి,యువ నాయకులు సురేందర్ నాథ్ రెడ్డి,గుర్రప్ప తదితరులు నేతాజీ రోడ్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి అందించు సామాగ్రిని స్కూలుకే ఇవ్వాలి

విశాలాంధ్ర-పుంగనూరు: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అందించు సన్న బియ్యం రాగిపిండి బెల్లమును సిఆర్సి కేంద్రాలకు కాకుండా నేరుగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకే అందివ్వాలని డిమాండ్ చేస్తూ ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా మోహన్ పుంగనూరు మండల అధ్యక్షులు హరి కిషోర్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ బాలసుబ్రమణ్యం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు గంటా మోహన్ హరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మధ్యాహ్న భోజన పథకానికి ఇచ్చే సరుకులన్నీ పాఠశాలల్లోనే దింపి ప్రధానోపాధ్యాయులకు అప్ప చెప్పే వారన్నారు కానీ పాఠశాల పున ప్రారంభమైనప్పటి నుండి సిఆర్సి కస్టర్ పరిధిలో దింపుతున్నారన్నారు దీని వలన అక్కడి నుండి పాఠశాలలకు చేరవేయాలంటే రవాణా సౌకర్యం లేక ఉపాధ్యాయులు సరుకులను తరలించడం కొరకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా ఉన్నత అధికారులు దీనిపై దృష్టి సాధించి గతంలో లాగా యధావిధిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకే సరుకులు అందించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు కృష్ణమూర్తి వెంకట్ రెడ్డి సుబ్రహ్మణ్యం మధు ఫాతిమా సరస్వతి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల ఎస్వి హైస్కూల్ నందు పిల్లలకు అవగాహన



విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలోని ఎస్.వి. హై స్కూల్ నందు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుమల డీఎస్పీ విజయ శేఖర్ హాజరై విద్యార్థులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడక ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైమ్ జాగ్రత్తలు, మహిళల రక్షణ, చైల్డ్ రైట్స్, చైల్డ్ ప్యూస్ (పిల్లల దృక్పథం), వ్యక్తిత్వాభివృద్ధి వంటి అంశాలపై లోతుగా చర్చించారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, చట్టపరమైన అవగాహన మరియు భద్రత పట్ల చైతన్యం పెంపొందించేలా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి. హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, తిరుమల 2 టౌన్ సీఐ శ్రీరాములు, ఎస్ఐ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులపై సానుకూల ప్రభావాన్ని చూపి, వారు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహద పడతాయని డీఎస్పీ విజయ శేఖర్ అన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర అందరి ఆశయం కావాలి

విశాలాంధ్ర-చౌడేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కేవలం విద్యావ్యవస్థ కాకుండా సమాజంలో అందరి ఆశయం కావాలనీ అప్పుడే అది సాధ్యమని చౌడేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిని లీలా మాధురి పేర్కొన్నారు.శనివారం దిగువ పల్లి సచివాలయం మరియు కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రం ఆవరణలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చేతాచెదారాలను తొలగించారు. స్వచ్ఛమైన వాతావరణం ఆరోగ్యవంత మైన సమాజానికి మూలమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని గ్రామస్తులకు తెలియజేసి వాళ్ళని భాగస్వాములను చేయాలని యం.పి.డి.ఓ పిలుపునిచ్చారు. గ్రామస్తులు ప్లాస్టిక్ వ్యర్థాల కోసం ప్రతిజ్ఞ చేసారు.గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అంటూ ర్యాలీ చేశారు.కార్యక్రమం లో ఉపాధ్యాయులు, పశువైద్యాధికారులు పవన్ కుమార్,దినేష్ రెడ్డి, స్థానిక నాయకులు బోయకొండ సుబ్బు, గణేష్, సోము, బాలకృష్ణ, శివ, గ్రామస్తులు, సచివాలయ సిబ్బందిమరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్లోరింగ్ టైల్స్ వితరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని తూర్పు వీధిలో ఏర్పాటై ఉన్న సరస్వతి శిశు మందిరం అదనపు గదులకు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో రొటేరియన్స్ సేగు శ్రీనివాసులు, బండి ధనుంజయ రెడ్డి, నెలబల్లి సిద్ధారెడ్డి ల దాతృత్వంతో 25 వేల రూపాయలు విలువచేసే ఫ్లోరింగ్ టైల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... రోటరీ వెస్ట్ క్లబ్ ద్వారా గూడూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, పేద విద్యార్థు లకు అతి తక్కువ ఫీజుతో విలువలతో కూడిన విద్యను అభ్యసించే పాఠశాలకు సాయం అందించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నూతనంగా రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన విజయ భాస్కర్ రెడ్డిని, రాఘవరెడ్డిని, ప్రముఖ ఆడిటర్ కంటి రామ్మోహనరావు, పాఠశాల అధ్యక్షులు మురళీరెడ్డి సన్మానించారు. రొటేరియన్స్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, వాసు గౌడ్, సనత్ కుమార్ రెడ్డి, నాసిన నాగులు, చోడవరం గిరిబాబు, బొమ్మిడి శ్రీనివాసులు, డివి సుబ్రహ్మణ్యం, మాలి హరినాథ్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, కె.శ్రీనివాసరావు, పి.హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

కంటతడి పెట్టించిన హరికథ గానం

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలోని సి.రామాపురం లో నిర్వహిస్తున్న మహా భారత ఉత్సవాలలో శనివారం భాగవతారిణి అనసూయ ఆలాపించిన ద్రౌపతి మానసంరక్షణ హరికథ గానం వీక్షకులను కంటతడి పెట్టించింది. కౌరవ పాండవులు రాజసూయ యాగం అనంతరం జూదమాడటం జూదంలో ధర్మరాజు సర్వస్వం ఓడిపోవటం, ద్రౌపతిని కురు సభకు తీసుకుని వచ్చి యోధానయోధులందరూ చూస్తూఉండగా నిండు సభలో వస్త్రాపహరణం గావించటం వంటి సన్నివేశాలను కళ్ళకు కట్టినట్లు భాగవతారిణి గానం చేసింది. ఈ నేపథ్యంలో బి.యన్.రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రామినేని ప్రియాంక, బి ఎన్ నవీన్ కుమార్ రెడ్డి భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. అర్చకులు పోతురాజు ఉత్సవమూర్తిని చుట్టుగుంట వద్దకు తీసుకుని వెళ్లి పవిత్ర జలాన్ని సేకరించి ద్రౌపతి,శ్రీకృష్ణ, పాండవులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉత్సవ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి సమస్యలు చోటు చేసుకోకుండా సౌకర్యాలు కల్పించారు.

వేదాల అధ్యయనం ద్వారా ఒత్తిడిని జయించవచ్చు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు అతిథి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ కుమార్, జర్మనీ, రీసెర్చ్ ఎనర్జీ సైంటిస్ట్ డా. దారా యస్ గుప్తనామ్, మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, కంట్రోలర్ ఆఫ్ ఎక్సమినేషన్ డా. వనజాక్షమ్మ, న్యూరో సర్జరీ విభాగాధిపతి డా. రమేష్ చంద్ర, బయోటెక్నాలజీ విభాగాధిపతి డా. శర్మ, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.సుధారాణి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అతిథిగా జర్మనీ నుండి విచ్చేసిన రీసెర్చ్ ఎనర్జీ సైంటిస్ట్ డా.దారా యస్ గుప్త నామ్ స్విమ్స్ కు రావడం మరియు వారి యొక్క అనుభవాలను మనతో పంచుకోవడం, అలాగే వేదాలను అధ్యయనం చేయడం ద్వారా తమ జీవితాలను మెరుగుపచడానికి మరియు ఒత్తిడిని జయించవచ్చునని తెలిపారు. అతిథిగా జర్మనీ నుండి విచ్చేసిన రీసెర్చ్ ఎనర్జీ సైంటిస్ట్ డా.దారా యస్ గుప్తనామ్ ప్రసంగిస్తూ. వేద శాస్త్రాలు ఆధునిక అనువర్తనాల్లో, ముఖ్యంగా విద్యా రంగంలో, సైన్స్, టెక్నాలజీ మరియు ఆధ్యాత్మికతలో కొత్త అవకాశాలను వస్తున్నాయని, వేదాల నుండి వచ్చిన సూత్రాలు మరియు జ్ఞానం నేటి శాస్త్రీయ పరిశోధనలకు, సాంకేతిక అభివృద్ధికి ప్రేరణనిస్తున్నాయి. వేదాలలోని సూత్రాలు ఆధునిక శాస్త్రాలైన భౌతికశాస్త్రం, ఖగోళశాస్త్రం, వైద్యం మరియు గణితం వంటి రంగాలలో కొత్తమార్గాలను అన్వేషించ డానికి ఉపయోగపడుతుందని, వేదాలలోని కొన్ని సూత్రాలు వ్యక్తిగత మరియు మానసిక ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని, ధ్యానం, యోగా మరియు ఇతర వేద అభ్యాసాలు ఒత్తిడిని తగ్గించడానికి, ఏకాగ్రతను పెంచడానికి మరియు మానసిక ప్రశాంతతను పొందడానికి సహాయపడుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్, ఫిజియోథెరపీ, శ్రీ పద్మావతి వైద్య కళాశాల, అలైడ్ హెల్త్ సైన్సెస్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ద్రౌపదీ ధర్మరాజుల స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ, ధర్మరాజుల స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 10,03,883 వచ్చినట్లు ఆలయ అధ్యక్షుడు రవియాదవ్ తెలిపారు. శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు మాట్లాడుతూ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని కంకణాల ద్వారా రూ.3,12,000, హుండీ ద్వారా రూ.75,588, విరాళాలు, ఉభయదారుల ద్వారా రూ.6,16,295 వచ్చిందన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు రూ.7,08,513 ఖర్చులు పోను రూ.2,95,370 లు మిగులు ఉందని, వీటిని ఆలయ అభివృద్ధికి వెచ్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి గౌతంరాజు, ఉపాధ్యక్షుడు కట్లరవిరెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, ఉప కోశాధికారి సాయితాయల్, పలువురు పాల్గొన్నారు.

గంధమహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలో వెలసి ఉన్నటువంటి హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా వారి గంధమహోత్సవ కరపత్రాలను దర్గా ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ చేతుల మీదుగా దర్గా ఆవరణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మొహరం మాసం తర్వాత వచ్చేటువంటి సఫర్ నెల చంద్రోదయం చూసిన వెంటనే హజరత్ సయ్యద్ జాఫర్ మస్తాన్ ఔలియా వారి దర్గా నందు నిషాన్ జెండా కార్యక్రమం జరుగుతుందని ఇది దాదాపు 150 సంవత్సరాల నుండి జరుగుతూ వస్తుందని అందులో భాగంగా గంధమహోత్సవ కరపత్రాలను ఆవిష్కరించామని ముందుగా ఈనెల 26వ తేదీ శనివారం సాయంత్రం ఏడు గంటలకు నిషాన్ కార్యక్రమం జరుగుతుందని ఆగస్టు 13వ తేదీ బుధవారం గంధమహోత్సవం జరుగుతుందని భక్తుల సౌకర్యార్థం దర్గా ఆవరణములో గంధ మహోత్సవం రోజు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. భక్తులందరూ కూడా ఈనెల 26న జరిగే నిషాన్ జెండా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ రియాజ్ అహ్మద్, మత గురువులు మగ్దూమ్ అలీషా, గౌస్ మస్తాన్ ఖాదరి, కమిటీ ప్రతినిధులు షానవాజ్, సంధాని భాష, గోల్డెన్ గౌస్, యస్దాని భాష, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

యువతక్రీడల్లో రాణించాలి

ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యువత క్రీడల్లో రాణించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శనివారం యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. కాసేపు క్రీడాకారులతో కలిసి ఆయన వాలీబాల్ ఆడారు. ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యువత క్రీడల్లో రాణించడం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. నియోజకవర్గంలో తాను క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యువత పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైయస్ఆర్సీపీ ఓడిపోలేదు కానీ ఈవీఎంలు ఓడగొట్టాయి

బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో నూక తోటి రాజేష్

విశాలాంధ్ర-సత్యవేడు: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి జగనన్న పార్టీ ఓడిపోలేదు కానీ ఈవీఎంలు ఓడగొట్టాయి అని తిరుపతి జిల్లా సత్యవేడు వైయస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నూక తోటి రాజేష్ ఆరోపించారు. శనివారం స్థానిక బేరి శెట్టి కల్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నూకతోటి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరిగితే వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందన్నారు.టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో కొన్ని అమలు జరిగిన మిగిలినవి ఇంతవరకు అమలుకు నోచుకోలేదు.చంద్రబాబు తనయుడు మంత్రి నారా లోకేష్ పరిపాలన పక్కనపెట్టి రెడ్ బుక్కు అమలులో బిజీగా ఉన్నట్టు విమర్శించారు.అయితే తమకు ఎటువంటి రెడ్బుక్కు అవసరం లేదని వైఎస్ఆర్సిపి నాయకులను ఇబ్బందులు పెట్టే వారిని గుర్తించుకొని అధికారంలోకి రాగానే వారికి చుక్కలు చూపించడం ఖాయమని ఆయన హెచ్చరించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఎవరైతే శ్రమించి పార్టీ బలోపేతరకు కృషి చేస్తారో వారికి అవకాశాలు ఉంటాయన్నారు.వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో వారానికి రెండు రోజులు తాను అందుబాటులో ఉంటానని,సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో కొందరు అసంతృప్తి జ్వాలలను వెలిబుచ్చారు.జిల్లా నాయకుల ముఖ్య

కార్యక్రమాలను నియోజవర్గ కేంద్రం సత్యవేడులో నిర్వహించాల్సింది పోయి ఇతర మండలాల్లో నిర్వహించడంపై సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ మునిశేఖర్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యలను చెప్పుకునేందుకు ముఖ్య నాయకులకు ఫోన్ చేసిన,కలుసుకోవాలన్న కుదరడం లేదని రామచంద్రపురం వైఎస్ఆర్సిపి నాయకులు మునస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధికి సంబంధించిన ఓ వర్గం నాయకులు గైరాజరు కావడంపై గుసగుసలు వినిపించాయి. తదనంతరం ఇన్చార్జ్ నూక తోటి తోటి రాజేష్ నాయకులతో కలిసి బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సురుటుపల్లి ఆలయ మాజీ చైర్మన్ బాలాజీ రెడ్డి, బెల్ట్ రమేష్, మస్తానమ్మ,గోవిందస్వామి, గురుప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నుండి ఇంధనం : సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-రేణిగుంట: రీసైక్లింగ్ కోసం వచ్చిన ఘన వ్యర్థాలను వినియోగించుకున్న తర్వాత ఎనర్జీ ప్లాంట్లకు తరలించి ఇంధనాన్ని ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. శని వారం ఉదయం రేణిగుంట మండలం తూకివాకం వద్ద ఉన్న ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తిరుపతి సహా సమీపంలోని 50 కిలోమీటర్ల పరిధిలో సేకరించిన వ్యర్థాలను ఎనర్జీ ప్లాంట్లకు తరలించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని స్పష్టం చేశారు. ఇదే తరహాలో విశాఖపట్నంలో సైతం ప్లాంట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యర్థాల నిర్వహణలో దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల నుండి 9 వేల మెట్రిక్ టన్నుల అర్థాలు వస్తున్నాయని చెప్పారు. అందులో తడి చెత్త 5500 టన్నులు పొడి చెత్త 3,500 టన్నులు వస్తోందని తెలిపారు. అక్టోబర్ నాటికి చెత్త లేని రాష్ట్రంగా తీర్చిదిద్ది వ్యర్థాలను సద్వినియోగం చేసుకునే విధంగా ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వివిధ తడి వ్యర్థాల ద్వారా బయోగ్యాస్, కంపోస్ట్, పొడి చెత్త తో ప్లాస్టిక్ గ్రాన్యూల్స్ తయారు చేసేందుకు వీలు ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగానీ సత్యప్రసాద్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, స్వర్ణాం ధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి,ఆరని శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మౌర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాసెసింగ్ ప్లాంట్ ను సందర్శించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర - రేణిగుంట: తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంటకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మధ్యాహ్నం రేణిగుంట మండలం తూకివాకం వద్ద ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను సందర్శించి అధికారులను అభినందిస్తూ దేశంలోనే రోల్ మోడల్‌గా రాష్ట్రం నిలిచేలా ఇలాంటి ప్లాంట్లను నిర్వ హించాలని సూచించారు. ట్రీట్ చేసిన నీటిని ఎలా సద్వినియోగం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించిన సీఎం రీసైకిలింగ్ కోసం వచ్చిన ఘన వ్యర్థాలను వినియోగించుకున్న తర్వాత వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని సూచన చేశారు. తిరుపతి సహా 40 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో సేకరించిన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని స్పష్టం చేశారు. విశాఖ సహా పరిసర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో వ్యర్థాలను సద్వినియోగం చేసేలా చూడాలని కోరారు. ఇళ్ల నుంచి, మార్కెట్ నుంచి సేకరించిన కూరగాయల వ్యర్థాలను ఎంత మేర ఎరువులుగా తయారు చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం :

తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం శనివారం విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం లభించింది. విమానాశ్రయంలో స్వాగతం పలికిన వారిలో రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, డీఐజీ షిమోషి బాచ్ పాయ్, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ , ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శు భం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశ, తిరుపతి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు, నగిరి, వెంకటగిరి ఎమ్మెల్యే లు ఆరని శ్రీనివాసులు, ఆదీమూలం, నెలవల విజయశ్రీ , పాశం సునీల్ కుమార్, భాను ప్రకాష్, కె. రామకృష్ణ, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి, జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్,రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, ఏపీ గ్రీనింగ్ బ్యూటిఫికేషన్స్ చైర్మన్ సుగుణమ్మ, తుడ చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, బి జె పి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. ముఖ్య మంత్రికి విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. ముఖ్య మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ అర్జీదారుల నుండి అర్జీలు తీసుకొన్నారు. అనంతరం రోడ్డు మార్గాన తూకివాకం వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ కు బయల్దేరి వెళ్ళారు.

పూల వర్షంతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణంలో శనివారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా , రేణిగుంట పట్టణ సీనియర్ నాయకులు పుష్ప నాదం ఆధ్వ ర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పూల వర్షంతో, బాణసంచాల నడుమ స్వాగతం పలికారు. కాన్వాయ్ నుంచి ఆయన మహిళలు కార్యకర్తలు అభిమానులకు అభివాదం చేశారు. మండల కేంద్రమైన రేణిగుంట పంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని స్థానిక నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మునస్వామి నాయుడు, అఫ్రోజ్ ,చిన్నారెడ్డి, సుబ్ర హ్మణ్యం రెడ్డి, నాదముని రెడ్డి, మనీ, కన్నా రెడ్డి, రవి, బిజెపి తిరుపతి జిల్లా కార్యదర్శి బీడీ బాలాజీ, బిజెపి నాయకులు కార్యకర్తలు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో పారిశుధ్య కార్మికులతో కలిసి ఆలయ పరిసరాలను శుభ్రం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు

మంచి పుస్తకం జీవితాన్ని మార్చగలదు

- అపోలో యూనివర్సిటీ వీసీ డా. హెచ్. వినోద్ భట్

విశాలాంధ్ర -చిత్తూరు : మంచి పుస్తకం జీవితం అంటే ఏమిటో చెప్తుంది. పఠన అలవాటు భావ ప్రకటనను, స్వంత అభిప్రాయాల వ్యక్తీకరణను పెంచుతుంది," అని అపోలో యూనివర్సిటీ వైస్-చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ అన్నారు. అపోలో యూనివర్సిటీలోని డా. ప్రతాప్ సి రెడ్డి నాలెడ్జ్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన రీడర్స్ క్లబ్ సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థులతో తిలోస్ ట్రూప్స్ పుస్తకంపై చర్చించారు. విద్యార్థులు ఈ పుస్తకం పఠనానంతరం తమ అనుభూతులు, అభిప్రా యాలను పంచుకున్నారు. కథా నేపథ్యం, పాత్రల ప్రేరణ, సామాజిక బాధ్యత వంటి అంశాలపై పుస్తకం అందించే సందేశాన్ని విశ్లేషించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సల ర్ వినోద్ భట్ మాట్లాడుతూ… "పాఠ్య పుస్తకాలు ఉద్యోగాల సాధనకు సహాయప డుతాయి, కానీ మంచి పుస్తకాలు జీవన విలువలను నేర్పుతాయి. యువత సమ యాన్ని వృథా చేయకుండా మంచి పుస్తకాల పఠనాన్ని అలవర్చుకోవాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ క్లబ్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ డా. బి. నాగేశ్వరరావు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు ఇ. జన్యశ్రీ, సి. మౌనిక, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆడికృత్తిక మహోత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాల యానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన శ్రీవల్లీ, దేవసేన సమేత కుమారస్వామి ఆల యంలో ఆదివారం ఆడికృత్తిక మహోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో భక్తులు తాకిడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆలయ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు శ్రీకాళహస్తి, పరిసర ప్రాం తాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో రానున్నారు. క్యూలైన్ల ఏర్పాటు కూడా చేశారు. ఇక ఉదయం 9గంటలకు స్వామి అమ్మవార్లు ఇంద్ర విమానం, రాత్రి మయూర వాహనంపై విహరించనున్నారు.

విశాలాంధ్ర విలేకరులు కావలెను

విశాలాంధ్ర తిరుపతి, చిత్తూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి, వడమాలపేట, నగరి, నారాయణవనం, నాగలాపురం, వరదయ్యపాలెం, వాకాడు, చిట్టమూరు, పెళ్ళకూరు, డక్కిలి, వెంకటగిరి రూరల్, ఎర్రవారిపాళెం, ఐరాల, తవణంపల్లి, యాదమరి, శాంతిపురం, గుడిపల్లి.

వివరాలకు: 9490952134